# <u>పత్రికా ప్రకటన</u>

తేది.23.07.2017.

## <u>అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కార్డెన్ సెర్చ్</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షణ మరియు వివిధ దొంగతనాల నివారణ చర్యలో భాగంగా, చెడునడత కలిగిన వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై కార్డన్ సెర్చ్‌లను ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో నిర్వహించడం జరుగుతోంది.

తద్వారా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు ఈ పోలీస్ శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందిచాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలియజేసి తమ వంతు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ది.23.07.2017న అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి రాజరాజేశ్వరిపేటలో కార్డన్ సెర్చ్ నిర్వహించి చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లు, పాత నేరస్థులు గురించి సమగ్ర సమాచారం సేకరించడంతో పాటు ప్రస్తుతం వారి నడవడిక, కార్యకలాపాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరిగింది. **మొత్తం 464 మంది వ్యక్తులను విచారించిన క్రమంలో అందులో ఏడుగురు అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు 4 ఆటోలు సీజ్ చేయడం జరిగింది.**

మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి శాంతి భద్రతలు, ప్రజల భద్రతను మరింత పెంపొందిస్తామని తెలియజేస్తున్నాము. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజలు కొంత అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది. కావున చైతన్యవంతులైన విజయవాడ నగర ప్రజలు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను అవగాహనతో గ్రహించి సహకరించగలరని కోరుతున్నాము.

రాజరాజేశ్వరిపేట నందు నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో లా & ఆర్డర్ డిసిపి-2 శ్రీ కాంతి రాణాటాటా ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో నార్త్ జోన్ ఏసిపి శ్రీ శ్రీమతి కె.శ్రావణి, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

--××--